క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ డివిజన్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను అభిమానులు సోమవారం మల్టీప్లెస్ థియేటర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ వేముల నర్సయ్య, లాకా రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు ఇండ్ల గణేష్ అధ్యక్షతన, నాయకులు బంటు రాజు, ఉపేందర్, పండు, గిరి, నవీన్, శేఖర్ పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త ఆందోళనలు

దేవరకొండ : బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. సోమవారం దేవరకొండలో నిర్వహించిన సీఐటీయూ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు నల్ల వెంకటయ్య, నాగరాజు, వెంకటేశ్, నల్లా వెంకటయ్య, శ్రీను, విమల, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

డిండి : డిండి స్పోర్ట్స్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బాధమోని శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా గడ్డమీది సాయి కుమార్, గౌరవ అధ్యక్షుడిగా మధుసూధనాచారి, ఉపాధ్యక్షులుగా ఏటీ కృష్ణ, బొల్లే శైలేష్, సహాయకార్యదర్శిగా చింతపల్లినరేష్, కోశాధికారిగా ముమ్మడి రమేష్‌తోపాటు కార్యవర్గ సభ్యులు, సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు నేరేడుచర్లలో ఉచిత బస్‌పాస్ మేళా

మిర్యాలగూడ టౌన్ : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల మేళా మంగళవారం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డిపో పరిధిలోని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాలకు చెందిన దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లను ఇవ్వాలని లయన్స్‌క్లబ్ నేరేడుచర్ల వారు కోరినట్లు తెలిపారు. ఆయా మండలాలకు చెందిన దివ్యాంగులు నేరేడుచర్ల మున్సిపాలిటీకి ఉదయం 9గంటలకు వరకు రావాలన్నారు. వచ్చేటప్పుడు ఆధార్‌కార్డుల జీరాక్స్, సదరం సర్టిఫికేట్స్ జీరాక్స్‌లతో పాటు, పాస్‌ఫొటో సైజ్ ఒకటి తీసుకుని రావాలన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తులు

త్రిపురారం : తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియెట్‌లో అడ్మిషన్లు పొందేందుకు ప్రభుత్వం ఈనెల 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెన్నాయిపాలెం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సైదిరెడ్డి, సహాయ కోఆర్డినేటర్ మాలోతు దశరథ నాయక్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువును మధ్యలో ఆపేసిన వారు, ఆర్థిక ఇబ్బందులతో రెగ్యులర్‌గా చదువును కొనసాగించలేని వారు ఓపెన్ టెన్త్ తీసుకోవడానికి అవకాశం ఉందని, పదో తరగతి పాస్ అయిన వారు ఇంటర్మీడియెట్ అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉందన్నారు. పదో తరగతి అడ్మిషన్ కోసం రికార్డు షీట్, ఆధార్‌కారుడ, పాస్ ఫొటో, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫొటోలు, రావాలన్నారు. ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందాలనుకుంటే చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 9849573645,8555917912 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని తెలిపారు.

ఓర్సు నర్సింహారావుకు జానారెడ్డి పరామర్శ



పరామర్శిస్తున్న జానారెడ్డి, శంకర్‌నాయక్

నాగార్జునసాగర్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓర్సు నర్సింహారావును మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సోమవారం పరామర్శించారు. నందికొండ మున్సి పాలిటీ పైలాన్‌కాలనీకి చెందిన నర్సింహారావు కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, మోహన్‌రావులు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట బత్తుల వెంకటేశ్వర్లు, జంగయ్య, శ్రీను, నాగరాజు, శంకర్, విక్రం ఉన్నారు.

పకడ్బందీగా దరఖాస్తుల ఆన్‌లైన్

- ప్రత్యేక వెబ్‌సైట్‌లో డేటా ఎంట్రీ
- 17వ తేదీలోగా ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశం
- మిర్యాలగూడ నియోజకవర్గంలో 85,895 దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు



డేటా ఎంట్రీ నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ టౌన్ : ప్రజా పాలన కార్యక్రమంలో అభయాస్తం పథకంలో భాగంగా ఆరు గ్యారంటీల దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పకడ్బందీగా సాగుతుంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో 85,895 దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 17వ తేదీలోగా దరఖాస్తులన్నింటినీ వివిధ శాఖల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను వినియోగిస్తూ దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మాడుగుపల్లిలో 667, అడవిదేవులపల్లి 6,245, వేములపల్లిలో 9,455, మిర్యాలగూడ మండలంలో 21,805, మిర్యాలగూడ మున్సిపాలిటీలో 30, 885, దామరచర్ల మండలంలో 16,838 దరఖాస్తులు వచ్చాయి.

ముమ్మరంగా ఆన్‌లైన్ నమోదు

ప్రజా పాలన కింద స్వీకరించి దరఖాస్తులను ప్రత్యేక వెబ్‌సైటల్ నమోదు చేస్తున్నారు. డేటా ఎంట్రీ కోసం రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీల ఆపరేటర్లతో పాటు మరికొంతమంది ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్, మండల తహసీల్దార్లు, ఎంపీడీఓల బృందం లీడర్లుగా దరఖాస్తులు నమోదును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రతీ ఆపరేటర్ రోజుకు 70నుంచి 100 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. చివరిలో ఎవరు దరఖాస్తులు నమోదు చేశారో కూడా వివరాలను తీసుకున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ నిక్షిప్తంగా పూర్తి చేసేందుకు మున్సిపాలిటీకి చెందిన 48 వార్డులకు చెందిన దరఖాస్తులు కెఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజేత డిగ్రీ కళాశాలలో, మిర్యాలగూడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంతో పాటు అన్నీ గ్రామ పంచాయతీల్లో, దామరచర్ల 35, మిర్యాలగూడ మండలం 46, అడవిదేవులపల్లి 13, మాడుగులపల్లి 13, వేములపల్లి 12 గ్రామ పంచాయతీల్లో ఆపరేటర్ల ద్వారా డేటా ఎంట్రీ చేయిస్తున్నారు.

తప్పుల్లేకుండా నమోదు చేయిస్తున్నాం



దరఖాస్తుల్లో ఉన్నది ఉన్నట్లుగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించాం. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాం. దరఖాస్తులను ఎలా నమోదు చేయాలో వివరించాం. డేటా ఆధారంగానే ఆయా పథకాల లబ్ధిదారులకు అందుతాయి. ఆధార్, రేషన్ కార్డు, సెల్‌ఫోన్ నంబర్ అతి జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించాం.

– ఎస్. హరిబాబు, తహసీల్దార్, మిర్యాలగూడ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

డిండి : ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాధవరం సునీతా జనార్దన్‌రావు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సభాదృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆయన సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీలను లబ్ధి చేకూర్చే విషయంలో నిర్లక్ష్య వైఖరి, డబ్బులు వసూలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండల కేంద్రంలో ఇరిగేషన్ శాఖ పేరు మీదకు మారిన వ్యవసాయ భూములు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అర్హులైన రైతులందరికీ పట్టాలిప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. డిండి నుండి దేవరకొండ వెళ్లే రోడ్డుమార్గంలో డిండి పట్టణం నుంచి 3.5 కిలోమీటర్ల వరకు రూ2.40కోట్లు ఖర్చు చేసి వేసే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రఘురామ జనరల్ ఆస్పత్రి, మండలంలోని శేషాయికుంట గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిర్పతయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ డానియల్, సీఐ సురేశ్, ఎస్ఐ.సైదులు వివిధ శాఖల మండలాధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, రేఖానాయక్, లక్పతినాయక్, శ్రీను, రాంసింగ్, దామోదర్‌రావు, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరరావు, దామోదర్‌రెడ్డి, వెంకటేష్, భీముడు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కాంప్లెక్స్‌లో దళారీ వ్యవస్థను నిర్మూలించాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ : పట్టణంలో ప్రభుత్వం నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్ 92షాపుల్లో దళారీ వ్యవస్థను నిర్మూలించి టెండర్లను పిలవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలో ఆర్డీఓ చెన్నయ్యకు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మున్సిపల్ కాంప్లెక్స్‌లోని షాపులకు నేటికీ టెండర్లు పిలవకపోవడంతో అందులో దళారీ వ్యవస్థ నడుస్తుందన్నారు. జీవనోపాధి కోసం ఎంతో మంది నిరుద్యోగులు వ్యాపారం చేసుకుంటూ నెలకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు దళారులకు చెల్లిస్తున్నారని దీంతో మున్సిపాలిటికీ దక్కాల్సిన ఆదాయాన్ని దళారులు గండి కొడుతున్నారన్నారు. ప్రభుత్వాధికారులు కూడా ఈ విషయాన్ని చూసీచూడనట్లుగా వదిలేయడంతో దళారులు షాపులకు అద్దెను అమాంతం పెంచినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ కాంప్లెక్స్‌లోని 92షాపులకు టెండర్లు పిలిచి వ్యాపారస్తులకు మాత్రమే షాపులు దక్కేలా చర్యలు తీసుకోని ప్రభుత్వానికి ఆదాయం పెంచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహా, మురళియాదవ్, నరేష్, గంగాధర్, పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి



మిర్యాలగూడ టౌన్: ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న బంజారా సేవా సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఫిబ్రవరి 15వ తేదీన శ్రీసంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా సెలవు దినంగా ప్రకటించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సోమవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఆలిండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సెలవు లేకపోవడంతో గిరిజన ఉద్యోగులు ఎవరూ జయంతిలో భాగస్వాములు కాలేకపోతున్నారని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు పానుగోతు నాగరాజునాయక్, లావూడి బాలాజీనాయక్, రమేష్‌నాయక్, ధీరావత్ మంజునాయక్, ధీరావత్ చాంప్లానాయక్, మండన్ రాజు, ఇస్లావత్ హరినాయక్, జవహర్ నాయక్, కిశోర్‌నాయక్, శివనాయక్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మాడుగులపల్లి : మండలంలోని ఆగామోత్కూరు గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ సభ్యుడు పతాని శ్రీను ఆ పార్టీ నాయకులతో సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పాలేరు వాగుపై వంతెన, పంచాయతీ భవనం, వాగుపై చెక్ డ్యాం నిర్మించాలని కోరారు. ప్రభుత్వ భూమిలో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని విన్నవించారు. ఆయన వెంట సీపీఎం గ్రామశాఖ అధ్యక్షుడు బంటు రాజు, నకిరేకంటి అభి తదితరులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీని సకాలంలో పూర్తిచేయాలి

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో ప్రజలు చేసుకున్న దరఖాస్తుల ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ త్వరగా పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రజల నుంచి దరఖాస్తులను ఈనెల 17వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలని, వారికి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ, తహసీల్దార్ హరిబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి

మహిళా సమస్యలపై పోరాటం



ఐద్వా సభ్యత్వం అందజేస్తున్న వరలక్ష్మి

మిర్యాలగూడ అర్బన్ : మహిళా సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అన్నారు. సోమవారం ఒక్క రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మహిళలకు సభ్యత్వాలు అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినంత మాత్రాన మహిళలకు ఒరిగిదేమీ లేదని, చట్టసభల్లో మహిళలకు దక్కాల్సిన వాటా ఇవ్వాలన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ ప్రకారం 33శాతం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన, కంచర్ల ఊర్మిళ, కౌసల్య, మంగమ్మ, అంజలి, కృష్ణవేణి, సరిత, బీబమ్మ, పుష్ప, వజీరమ్మ పాల్గొన్నారు.

యువతలో ఆధ్యాత్మిక చైతన్యం కలగాలి



హాలియా : త్రిదండి రామానుజ దేవనాథ జీయర్ స్వామికి స్వాగతం పలుకుతున్న భక్తులు

హాలియా : నేటి యువతలో ఆధ్యాత్మిక చైతన్యం కలగాలని త్రిదండి రామానుజ దేవనాథ జీయర్ స్వామి అన్నారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం హాలియా పట్టణంలోని స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రవచనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి వ్యక్తి కృషి చేసినప్పుడే వ్యక్తిగత వికాసం పొందుతారన్నారు. త్రిదండి రామానుజ చిన్న జీయర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికాసతరంగిణి ద్వారా బాలలు, యువతుల్లో అవగాహన కలిపిస్తూ సమాజ సేవగా సర్వప్రాణి సేవ చేయుటకు సిద్ధం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాపపురం వెంకటాచార్యులు, రాయప్రోలు మురళికృష్ణ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనా రాఘవ చార్యులు, రావుల వెంకటేశ్వర్లు, భాగ్య, స్వాతి, శోభ, రాజ్యలక్ష్మి, చంద్రకళ, అనిత తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



కొండమల్లేపల్లి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీపీయూఎస్ నాయకులు



తిరుమలగిరి : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కొండమల్లేపల్లి : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం చేరిపల్లి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల బాధ్యులు గంజి అమరేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనవాసులు, లోక్యానాయక్, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మ య్య, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి తరి రాముతో కలిసి ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మొక్క పరశురాం గౌడ్, ఆవుల మధు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొంగరి సత్యనారాయణ, నాయకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, పరమేష్, శ్రీను, పాల్గొన్నారు.

డిండి : పీఆర్‌టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ సామ్యానాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు గౌడుగు శ్రీనువాస్, ప్రధానకార్యదర్శి కంచి శ్రీనివాస్, శివప్రసాద్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజేందర్ రెడ్డి, భీష్మాచారి, అంజయ్య, కమ్రుద్దీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలిగా కవిత

మాడుగులపల్లి : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మాడుగులపల్లి మండలాధ్యక్షురాలిగా మండల కేంద్రానికి చెందిన మంత్రాల కవిత నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి సోమవారం ఆమెకు మిర్యాలగూడలో నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సైదులుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కవితకు నియామకపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు మాధవి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



వస్త్రాంతండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

త్రిపురారం : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ అన్నారు. సోమవారం మండలంలోని వస్త్రాం తండాలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.20లక్షల నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రతీహామీని నెరవేరుస్తుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగార గౌతమి, రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాధారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు మైలారుషెట్టి సైదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

దేవరకొండ : దేవరకొండ మండలంలోని తూర్పుపల్లి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వార్డు సభ్యుడు నూనె సురేష్ స్థానిక ప్రజలతో కలిసి సోమవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్డు సక్రమంగా లేకపోవడంతో పాటు తదితర సమస్యలు పరిష్కారించాలని వినతిలో పేర్కొన్నారు.

వినోద్‌కుమార్‌పై ఆరోపణలు మానుకోవాలి



మాట్లాడుతున్న గడ్డం స్వర్ధర్‌రెడ్డి

వేములపల్లి : తెలంగాణ ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌పై కొంతమంది సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేయడం మానుకోవాలని సల్కునూరు పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్వరదర్‌రెడ్డి అన్నారు. సోమవారం సల్కునూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు వినోద్‌కుమార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆయనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వినోద్‌కుమార్ తన అన్న కూతురికి విద్యుత్‌శాఖలో ఉద్యోగం ఇప్పించుకొని ఇంట్లో ఉంచి జీతం ఇస్తున్నారని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. వాస్తవానికి వినోద్‌కుమార్‌కు అన్నలేరని, దగ్గర బంధువుల్లో కూడా అలాంటి వారు ఎవరూ లేరన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుమతిపురుషోత్తం

హాలియా : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతి పురుషోత్తం సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పేర్ల సుమతీపురుషోత్తం అధ్యక్షతన అనుముల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు ఎవరూ హాజరుకాకపోవడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలో 21గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు గాను కేవలం ముగ్గురు సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. అలాగే సభకు హాజరైన వివిధ శాఖల అధికారులు మొక్కుబడిగా తమ నివేదికలు చదివి అత్యవసరమైన పని ఉన్నవాళ్లలా సమావేశ మంది రాన్ని వదిలి వెళ్లిపోవడంతో మండల సర్వసభ్య సమావేశం మొక్కు బడిగా సాగింది. ఈ సమావేశానికి వచ్చిన అధికారులు తూతూ మంత్రంగా ప్రగతి నివేదికలు చదివి వినిపించిన కారణంగా సమస్యలు చర్చకు రాకుండానే గంటలోనే సమావేశాన్ని ముగించారు. అనంతరం సభలో ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి ఒక్కదాన్ని అధికారులు సత్వరమే పరిష్కరించాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధులకు సహాయ సహకారాలు అందిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ లక్ష్మి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ బాలునాయక్, పంచాయతీరాజ్ ఏఈ సాయి, సీడీపీఓ పద్మావతి, ఏపీఎం కళావతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఏడుకొండలు

మాడుగులపల్లి : ఎమ్మార్పీఎస్ టీఎస్ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మండల కేంద్రానికి చెందిన పుల్లెంల ఏడుకొండలు నియమితులయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కత్తుల తులసీదాస్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి ఏడు కొండలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదయ్య, ప్రచార కార్యదర్శి నాగయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఎర్రోళ్ల శ్రీను, చెరుకుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ



త్రిపురారం : పెద్దదేవులపల్లి అక్షింతల కలశాలకు పూజలు నిర్వహిస్తున్న నాయకులు, భక్తులు



మాడుగులపల్లి : తోపుచర్లలో అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న గ్రామస్తులు

త్రిపురారం : ఈ నెల 22న అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడి నుంచి పంపిన అక్షింతలను గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేస్తామని పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము తెలిపారు. సోమవారం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల కళశాలకు గ్రామంలోని నరసింహస్వామి ఆలయంలో అలాగే నర్లకంటి గూడెంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకుడు సింగం వెంకటేశ్వర్లు, యాదవ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జానపాటి సతీష్‌యాదవ్, రాముడు, ఠాకూర్ రమేష్‌సింగ్, సత్యం, అంజయ్య, రాము, సతీష్, మహేష్, అమర్‌సింగ్, సైదులు, జ్యోతి, అంజయ్య, గోపి, సాయి, గణేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల ఊరేగింపు

అడవిదేవులపల్లి : అయోధ్య రామాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన అయోధ్య, రామాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చిన అయోధ్య రామాలయ అక్షింతలను భక్తులు సోమవారం ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుర్ర శ్రీనునాయక్, కురాకుల రవీందర్, మునీనాయక్, రంగా, శ్రీను తదితరులున్నారు.

పెండ్లిపాకలో..

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో సోమవారం ఇంటింటికీ అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సావిత్రి శ్రీనివాస్, నిర్మలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని తోపుచర్ల, మర్రిగూడెం గ్రామంలో సోమవారం స్థానిక నాయకులు, రామభక్తులు ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, సతీష్ యాదవ్, పల్లె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.